

నర్సింహులపేట: గోపతండాలో ఇళ్లు మంజూరు చేయాలని కోరుతున్న మహిళలకు సర్ది చెబుతున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

## అందరికీ ఒకేసారి ఇవ్వలేం..

### ఇందిరమ్మ ఇళ్లు అడిగిన మహిళలతో ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

నర్సింహులపేట/ మరిపెడ/ దంతాలపల్లి, జూన్ 14: ఇందిరమ్మ ఇళ్లు అందరికీ ఒకేసారి ఇవ్వలేం అని ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. శనివారం నర్సింహులపేట మండలం పెద్దనాగారం, గోపతండాలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. గోపతండాలో మాట్లాడుతుండగా స్థానిక మహిళలు తమకు ఇళ్లు మంజూరు చేయాలని అడిగారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వంతడపల గ్రామంలో ఇల్లు నిర్మాణం చేయలేమని కొందరు చెబుతున్నారని, అక్కడివి కొన్ని ఇక్కడ అందించనున్నట్లు తెలిపారు. అందరికీ ఒకేసారి ఇవ్వలేమని, దశలవారీగా మంజూరు చేస్తామని చెప్పారు. తహసీల్దార్ రమేశ్‌బాబు, ఎంపీడీవో యాకయ్య, నాయకుడు రమేశ్ ఉన్నారు. మరిపెడ మండలం వెంకటయ్య తండా, పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డులు, దంతాలపల్లి మండలం పెద్దముప్పారంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. దంతాలపల్లి తహసీల్దార్ సునిల్‌రెడ్డి, ఎంపీడీవో వివేక్‌రామ్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కురవి, జూన్ 14: మండలంలోని అయ్యగారిపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈనెల 15న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కురవి, తిర్మలాపురం, అయ్యగారిపల్లి, చింతపల్లి, మాధవపురం, నల్లెల్ల, మోద్గులగూడెం పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మాలోతు హారిలాల్,** S/o: బిల్య **వయస్సు** : 29సం||లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : బలపాల, కురవి మండలం, వరంగల్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

గ్రామపంచాయితి బలపాల, మండలం, మండల పరిషత్తు కురవి, జిల్లా, జిల్లా పరిషత్తు మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి పరిధిలోని బలపాల గ్రామములోని గ్రామ పంచాయితి డోర్ నెం. 6-113 మింజుమలే ఆర్.సి.సి. నిర్మిత గృహ విస్తీర్ణం 587 చ||ఫీట్లు, గృహముతో సహా ఖాళీ స్థల విస్తీర్ణం 225.50 చ||గ||లు, సమము 188.54 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం.5815/2015,** గల ఆస్తికి హద్దులు : **తూర్పు:** గ్రామపంచాయతి రోడ్డు, **పడమర:** దాత మాలోతు బిల్య గారి స్థలము, **ఉత్తరం** : గ్రామ పంచాయతీ రోడ్డు, **దక్షిణం** : మాలోతు లచ్చిరాం గారి గృహము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## గుమ్మిదారులకు న్యాయం చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 14 : గుమ్మిదారులకు న్యాయం చేయాలని సీపీఐ నాయకుడు బీ విజయ్‌సారథి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో గుమ్మిదారులతో కలిసి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతంలో మున్సిపల్ అధికారులే స్వయంగా వాటిని ఏర్పాటు చేసి వ్యాపారాలకు ఇచ్చారని, ఇప్పుడు మళ్లీ వారే నోటీస్ ఇవ్వటం సరికాదని, ఎన్నో ఏళ్లుగా వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారిని బెదిరింపులకు గురిచేస్తే ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పురుగు కుమార్, రమేశ్, శ్రీధర్, రహీం, కవిత, యాకుబ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్**
★రామన్నపేట : 97 గజాలు, 26 Laks, 60 గజాలు G+1, 204 G+2 80 Laks, 204 G+1, 1.65 Cr, 204 OPలో 65 Laks, G+2, 1.50 Cr, 97 జజాలు, 150 గజాలు, 65Laks, 450 గజాలు- G+2, 3.65 Cr, 8096104080, 9912244025, 120 గజాలు 75 Laks.
NTW-000

**WANTED HOSPITAL STAFF**
jobs Apply Now!
★PHARMACY BOYS (Experienced)
★LAB TECHNICIANS (Experienced)
★COMPUTER OPERATORS & SUPERVISORS
Guardian Hospital, Mulugu 'X' Road, WGL. 12 to 2 PM.
NTW-522

**పాత ఫర్నీచర్ కావలెను**
★స్కూల్‌కు సంబంధించిన పాత ఫర్నీచర్ కావలెను. వెంటనే సంప్ర: శ్రీ భువనేశ్వరీ అప్పర్ ప్రైమరీ స్కూల్, సెల్: 8465877022.
NTW-337020

**డాక్యుమెంట్స్ పోయినవి**
★ANSIA SEEMA W/o ABDUL RAHMAN MOHAMMED R/o H-No 4-1-89, Gundlagadda Jangaon Town & Mandal, Jangaon Dist గార్లవి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ Plot Doct. No 8620/2023 & లింక్ Doct. No 1572/2002 గలవి House shift చేస్తుండగా పోయాయి. దొరికినవారు సంప్ర. 9603725855.
NTW-000

**WANTED**
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**
★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

**ADMISSIONS OPEN**
★GNM, B.Sc Nursing, B.Sc M.LT, B.Voc(all), B.Tech, B.Pham, Diploma-MLT, OA, OM, ANS, MIT, DIALYSIS, MPHA(M), Inter-MLT, MPHW(F), CS, A&T, PSTT Contact @ 9515137392.
NTW-000

**HOUSE FOR SALE**
★HNK బాలసముద్రం MLA క్యాంపు కార్యాలయం నుండి ఏకశిల పార్కు 40F రోడ్ నక్కలగుట్ట దగ్గర, N/S రెండువైపులా రోడ్‌లో 333 చ||గ||లలో మంచి క్వాలిటీతో నిర్మించిన G+3 భవనం 7 - 2BHK, లిఫ్ట్, 6 కార్ల పార్కింగ్, బోర్, మున్సిపల్ నల్లా, 24 గంటల నీటి సదుపాయం, లోన్, క్లియర్ టైటిల్, క్లియర్ డాక్యుమెంట్స్‌తో కూడిన గృహం 5.6 కోట్లకు అమ్మబడును. Ph: 9849829719, 9177278386.
NT-950683


**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# లీకేజీలు.. పట్టని అధికారులు

- 'మిషన్ భగీరథ' పైపుల్లోకి చేరుతున్న మురుగునీరు
- ప్రజలకు కలుషిత తాగునీటి సరఫరా
- రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు

పెద్దవంగర/ నర్సింహులపేట, జూన్ 14: మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతున్నాయి. ఈ క్రమంలో ప్రజలకు కలుషిత తాగునీరు సరఫరా అవుతోంది. రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తూ బురదమయమైంది. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. పెద్దవంగర మండల కేంద్రంలో శివాలయం వెళ్లే దారిలో భగీరథ పైపులైన్ పగిలి లీకవగా, గుంత తవ్వి మరమ్మతు చేసి పూడ్చరు. దీంతో అందులో మురుగునీరు నిలిచి పైపుల్లోకి చేరుతోంది. అదే నీటిని ఇళ్లకు సరఫరా చేయగా దుర్వాసన వస్తోంది. ప్రజలు తాగి అనారోగ్యానికి గురవుతున్నారు. తాగునీటి బోరు వద్ద మురుగునీరు నిలిచి బురదమయంగా మారింది. పశువుల దవాఖాన సమీపంలోని బోరు వద్ద మురుగునీరు చేరింది. కాగా, నర్సింహులపేట మండలం వస్రంతండా జీపీ పెద్దనాగారం నుంచి నర్సింహులపేటకు వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన పైపులైన్లు లీకేజీలతో ఇళ్ల మధ్యలో నీరు నిలిచి దోమలు పెరుగుతున్నాయి. రోడ్డుపై నీరు పారుతుండగా వాహనాల రాకపోకలకు పాదాచారులపై బురద పడుతోంది. లీకైన పైపు నుంచి నీరు బయటకు వచ్చి మళ్లీ బురద నీరు పైపులోకి వెళ్తోందని, దీంతో మురుగునీరు సరఫరా అవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పైపులైన్ లీకేజీలు మరమ్మతు చేయాలని వారు కోరుతున్నారు.



నర్సింహులపేట: పైపు లీకేజీ



పెద్దవంగర: రోడ్డుపై ప్రవహిస్తున్న లీకేజీ నీరు



పెద్దవంగరలో బోరు పంపు వద్ద నిలిచిన నీరు



నర్సింహులపేట: వస్రంతండాలో ఇండ్ల మధ్యలో నీరు



నర్సింహులపేట: రోడ్డుపై నిలిచిన బురద నీరు

## మృతుడి కుటుంబానికి రెడ్యా పరామర్శ

మరిపెడ, జూన్ 14: మండలంలోని బీచ్‌రాజుపల్లి రెవెన్యూ పరిధిలోని జరుపులతండాకు చెందిన బానోత్ భద్రునాయక్ అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావుతో కలిసి మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ నాతి కృష్ణ, రామారావు, రమేశ్, శంకర్, సురేశ్, రాంకిషన్, రవి, రామన్న, వీరేందర్ పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు

## ఆర్టీసీ అధిక చార్జీల భారం తగదు

తొర్రూరు, జూన్ 14: రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ చార్జీలు పెంచడాన్ని ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండీ అమీర్, మండల అధ్యక్షుడు ఆకాశ్ ఆట్లాడుతూ గతంలో రూ.1,150 ఉన్న బస్‌పాస్ చార్జీని రూ.1400కు పెంచడంతో పల్లె ప్రాంతాల నుంచి మండల, జిల్లా కేంద్రాలకు చదువుకోడానికి వెళ్లే విద్యార్థులకు భారంగా మారిందన్నారు. ఇప్పటికే తల్లిదండ్రులు పిల్లల బస్‌పాస్ ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం ఈ పెంపు ద్వారా విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్‌పాస్ చార్జీలను వెంటనే తగ్గించి, ఉచిత బస్‌పాసులు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షుడు మహేశ్, నాయకులు శివ, సందీప్, నవీన్ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని


కురవి, జూన్ 14: విద్యార్థి దశ నుంచే సైద్ధాంతిక నిబద్ధత కలిగిన పార్టీ నాయకుడు పోగుల శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాజోలు గ్రామంలో పోగుల శ్రీనివాస్ గౌడ్ ఇంటికి వచ్చిన సాంబశివరావు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30ఏళ్లుగా పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలంగా పనిచేసే వాడని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా పార్టీ కోసమే చివరివరకు పనిచేశారని తెలిపారు. గౌడ కులస్తుల కోసం ఎనలేని పోరాటాలు చేశారని పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వీ విజయసారథి, మరిపెడ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి, నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, కరణం రాజన్న, నెల్లూరి నాగేశ్వర్‌రావు, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, తురక రమేశ్, కలగూర నాగరాజు, బండారి రమేశ్, బొల్లు వెంకన్న, రవి, లోకేశ్, నాగార్జున పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న సాంబశివరావు, సీపీఐ నాయకులు

## బ్యాడ్మింటన్ క్రీడను ప్రోత్సహించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 14 : గ్రామీణ ప్రాంతాల్లో బ్యాడ్మింటన్ క్రీడను ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పింగిలి రమేశ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గిరిజన భవనంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జితేందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రతిభను వెలికితీయాలనేదే ప్రధాన లక్ష్యమని అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను 75 జట్లుగా చేసి ఆడించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపించనున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా అసోసియేషన్ కోశాధికారి నాగకిషన్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి కొమ్ము రాజేందర్, వెంకటేశ్వర్లు, సాంబమూర్తి, శంకర్, శ్యాంప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పింగిలి రమేశ్‌రెడి

## బావిలో పడి యువతి మృతి

డోర్నకల్, జూన్ 14: బావిలో పడి ఓ యువతి మృతిచెందిన ఘటన తొడేళ్లగూడెం సమీపంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన జీ సురేఖ(20) తొడేళ్లగూడెం సమీపంలో హైవే రోడ్డు పనులు చేసేందుకు కుటుంబ సభ్యులతో వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం మల విసర్జనకు వెళ్తున్నట్లు చెప్పి వెళ్లింది. చాలాసేపైనా రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా బావిలో శవమై కనిపించింది. మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

## విద్యుత్‌షాక్‌తో జూనియర్ లైన్‌మన్‌కు తీవ్ర గాయాలు

ఇనుగుర్తి, జూన్ 14: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తుండగా జూనియర్ లైన్‌మన్ కాలుకు తీవ్ర గాయాలైన ఘటన మండలంలో శనివారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన విద్యుత్‌శాఖ జూనియర్ లైన్‌మన్ అంబేద్కర్ మండలంలోని వీరారెడ్డిపల్లి సమీపంలో వ్యవసాయబావులకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు 11కేవీ విద్యుత్ తీగలకు తగిలి షాక్‌తో కాలుకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వెంటనే మహబూబాబాద్‌కు తరలించగా, మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారని స్థానికులు తెలిపారు.



చికిత్స పొందుతున్న జూనియర్ లైన్‌మన్ అంబేద్కర్

## ఎక్సైజ్ దాడులు.. ముగ్గురిపై కేసు

మహబూబాబాద్ రూరల్, జూన్ 14 : మండలంలోని అనంతారంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. 180 బస్తాల నల్లబెల్లం, 20 బస్తాల పటిక, 960 లీటర్ల బెల్లం పానకం, 60 లీటర్ల గుడుంబా, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. గుగులోత్ అశోక్, నీలం వీరన్న, సంగు నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు అశోక్, కానిస్టేబుల్స్ మధు, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి

దంతాలపల్లి, జూన్ 14: ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి విద్యార్థుల నుంచి పాఠ్యపుస్తకాలు, టై, బెల్టులు, యూనిఫాం పేరుతో అధిక ఫీజులు వసూళ్లు చేస్తు న్నారని, ఆయా పాఠశాలలపై కలెక్టర్, డీఈవో చర్యలు తీసుకోవాలని కోరారు.

## 'అంగన్‌వాడీల హక్కులను హరిస్తున్న కేంద్రం'

మహబూబాబాద్ రూరల్, జూన్ 14 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అంగన్‌వాడీల హక్కులను హరిస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీలను నిర్వీర్యం చేసే కుట్రలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు అందించాలని కోరారు. ఈ సమస్యలపై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. స్నేహబిందు, మల్లికాంబ, స్వరూప, శైలజ, అనురాధ పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం ఎంపికలు

నర్సింహులపేట/ గూడూరు, జూన్ 14: స్పోర్ట్స్ స్కూల్లో ఈ విద్యా సంవత్సరం నాలుగో తరగతిలో ప్రవేశానికి ఎంపికలు నిర్వహించనున్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ ఆదేశాల మేరకు హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి అడ్మిషన్ల కోసం ఈనెల 16 నుంచి 19 వరకు మండల స్థాయిలో ఎంపిక నిర్వహించనున్నట్లు నర్సింహులపేట ఎంఈవో రామ్మోహన్‌రావు, గూడూరు ఎంఈవో రవికుమార్ శనివారం తెలిపారు. 2016, సెప్టెంబర్ 1 నుంచి 2017, ఆగస్టు 31 మధ్య జన్మించి, ఈనెల 15 వరకు సాయంత్రం 5గంటల వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు మాత్రమే మండల స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఎంపికైన వారిని ఈనెల 24న జిల్లా స్థాయికి పంపనున్నట్లు వివరించారు. ఈనెల 19న గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

కురవి, జూన్ 14: మండలంలోని నేరడ మోడల్ స్కూల్/ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వై శ్రీకాంత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి నుంచి పదోతరగతి వరకు ఆన్‌లైన్‌లో సీట్ల భర్తీ పూర్తయ్యాక మిగతా సీట్లకు ఆఫ్‌లైన్‌లో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలోని 6 సీట్లు, బైపీసీలో 10 సీట్లు, సీఈసీలో 15 సీట్లకు, ఎంఈసీలోని మిగతా సీట్ల భర్తీ ఈనెల 19వ తేదీలోగా పాఠశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాగా, హెచ్‌పీటీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఖాళీగా ఉన్న పీజీటీ కామర్స్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## 'అదనంగా వెయ్యి ఇందిరమ్మ ఇళ్లు'

మహబూబాబాద్ రూరల్, జూన్ 14 : మహబూబాబాద్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు అదనంగా వెయ్యి కేటాయించినట్లు ఎమ్మెల్యే మురళీనాయక్ వెల్లడించారు. శనివారం హైదరాబాద్ రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఎంపీ పోరిక బలరాంనాయక్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో అధికంగా గిరిజనులు ఉంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని, అదనంగా వెయ్యి ఇళ్ల మంజూరుకు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు.

## నీట్‌లో ప్రణీతం సుహాస్ ప్రతిభ



మహబూబాబాద్ రూరల్, జూన్ 14 : నీట్ ఫలితాల్లో పట్టణ కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి శ్రీనివాస్ - మాధురి దంపతుల కుమారుడు ప్రణీతం సుహాస్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. నిరంతరం శ్రమిస్తూ పరీక్షలో 408 మార్కులు సాధించాడు. దీంతో పట్టణ ప్రముఖులు, స్నేహితులు అతడికి శనివారం అభినందనలు తెలిపారు.

## చెరువు కట్టలు మరమ్మతు చేయాలి

నెల్లికుదురు, జూన్ 14: గత ఏడాది సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు తెగిన చెరువు కట్టలను తక్షణమే మరమ్మతు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో శనివారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో 9నెలల క్రితం తెగిన రాజులకొత్తపల్లి, రావిరాల చెరువు కట్టలను ఇప్పటివరకు మరమ్మతు చేపట్టకపోవడంతో 1200 ఎకరాల వ్యవసాయ భూమి విస్తీర్ణంలో 2 పంటలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుమాండ్ల బాబుగౌడ్, తోట యాకన్న, నర్సయ్య, బాణాల యాకన్న, పెరుమాండ్ల పుల్లయ్య, భూక్యా భిక్షపతి, ఐలేశ్, రవి, వెంకన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

గార్ల, జూన్ 14: పినిరెడ్డిగూడెంకు చెందిన కల్లేపల్లి మైసయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని డీవైఎఫ్ఐ నాయకులు పరామర్శించి, ఆర్థికసాయం, 100 కేజీలు బియ్యం అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌స్టార్ ట్రస్ట్ కన్వీనర్ చింత కొండల్‌రావు, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెన నాగమణి, చింత మౌనిక, వంగూరి కొండయ్య, వెంకీ, వీరభద్రం పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

తొర్రూరు, జూన్ 14: పట్టణంలో శనివారం రాత్రి రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అన్నారం రోడ్డుపై రమేశ్, బాలరాజు తమ బైక్‌లపై వేగంగా వస్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. దీంతో ఇద్దరికీ తలలకు తీవ్ర గాయాలై తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు వెంటనే స్పందించి వారిని వరంగల్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## పశుసంవర్ధక శాఖకు నిధులు కేటాయించాలి

చిన్నగూడూరు, జూన్ 14: ప్రభుత్వం పశుసంవర్ధక శాఖకు నిధులు కేటాయించాలని, గొర్రెలు, మేకల పెంపకందారులను ఆదుకోవాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, అశోక్ డిమాండ్ చేశారు. మండల సదస్సులో వారు మాట్లాడారు. ఈనెల 22న జరిగే సంఘ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. మండల అధ్యక్షుడిగా భిక్షపతి, కార్యదర్శిగా రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా భిక్షపతి, ఉపాధ్యక్షులుగా ఐలయ్య, లింగన్న, వీరన్న, సహాయ కార్యదర్శులుగా శ్రీను, ఉపేందర్, నాగరాజు, కోశాధికారిగా లింగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘ నాయకులు వెంకన్న, ఉప్పలయ్య, గంగరాజు, మల్లయ్య ఉన్నారు.

## విమాన మృతులకు ఘన నివాళి

మహబూబాబాద్ రూరల్, జూన్ 14 : అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతులకు శనివారం రాత్రి శనిగపురంలో చిన్నారులు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. మెడికల్ కళాశాలపై కూలడంతో విద్యార్థులు సైతం మృతిచెందటం బాధాకరమని పేర్కొన్నారు. రమ్యశ్రీ, మాన్వితారెడ్డి, రిత్విక్ రామరాజు, మృదుల, సాయిశ్రీ పాల్గొన్నారు.



తండావాసులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

## సాదుతండాలో మెగా వైద్య శిబిరం

మహబూబాబాద్ రూరల్, జూన్ 14 : మండలంలోని సాదుతండాలో శనివారం బడావో బంజార ఫోజియ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ భూక్య లాజరస్ లాల్‌సింగ్ తండావాసులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. సీజనల్‌గా వచ్చే డెంగీ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తండావాసులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్‌ప్రేమ్‌సాగర్, కల్యాణి, విజయ్‌సూర్య, సాగర్‌సింగ్, ప్రియవిజయ్‌సింగ్, బాలరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

# కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 14: కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ సూచించారు. శనివారం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ల్లా జడ్జి కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్న చిన్న తగాదాలతో పోలీస్ స్టేషన్‌లో కేసులై కోర్టు చుట్టూ తిరగవద్దని సూచించారు. ఆస్తి తగదాలు, భార్యభర్తల గొడవలు, భూవివాదాలు, రాజకీయ కక్ష వంటి కేసులు రాజీకుదుర్చుకొని లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలన్నారు. కోర్టుల్లో అనేక కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకునేందుకు చాలాసమయం పడుతుందని, ఎక్కువగా లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకునేలా పోలీసులు కక్షిదారులను చైతన్యం చేయాలన్నారు. సమయం, డబ్బులు వృథా చేయకుండా జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతీమయూరి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, డీఎస్పీ తిరుపతి రావు పాల్గొన్నారు.

### తొర్రూరులో 588 కేసులు పరిష్కారం

తొర్రూరు : పట్టణంలోని సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మొత్తం 588 కేసులు పరిష్కారం కాగా, రూ.20,05,787 జరిమానాలు వసూలు చేసినట్లు జూనియర్ సివిల్ జడ్జి దామెర ధీరజ్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా వేగంగా, తక్కువ ఖర్చుతో కేసులు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. కక్షిదారులు రాజీకి సిద్ధపడితే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి పోలీస్ స్టేషన్ల వద్ద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు పక్షాలకు సమగ్ర కౌన్సెలింగ్ ఇచ్చి రాజీకి అవకాశం కల్పించాలన్నారు. ఈ ప్రక్రియలో పోలీస్ అధికారులు, న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలన్నారు. లోక్ అదాలత్‌లో ఏపీపీ వీ రేవతి, సీఐ గణేశ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముకుందరావు, జనరల్ సెక్రటరీ అశోక్, భాస్కర్, లాయర్లు వెంకన్న, మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.





మహబూబాబాద్ రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ



తొర్రూరు : లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్‌కుమార్

### మానుకోటలో 2,437 కేసులు పరిష్కారం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 2,437 కేసులు పరిష్కరించినట్లు జిల్లా జడ్జీ మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. 15 మోటర్ వాహనాల కేసుల్లో రూ.59లక్షల 85వేల జరిమానా, 497 క్రిమినల్ కేసుల్లో రూ.32,88,400 జరిమారా విధించినట్లు పేర్కొన్నారు. 17 సైబర్ నేరాల కేసులు పరిష్కారం కాగా, రూ.2,62,160 తిరిగి ఇచ్చేలా, 7 సివిల్, 4 చెక్ బౌన్స్ కేసులు పరిష్కారమైనట్లు వివరించారు.